50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18.

ఏడు[ప్రతి 50 పైసలు

శుక్రవారం 27-7-1979

[శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టైట్
కాపీయింగ్ సెంటర్
ట్రంక్ రోడ్ పేట - నెల్లూరు-1
జెరాక్స్ ఫోటో స్టైట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2188
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, ౖడైవింగ్ లైసెన్సులు
మొదలగునవి కాపీలుతీసి ఇవ్వబడును

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 29

This Year 92% Pass.

FOR EFFICIENT COACHING IN INTERMEDIATE
Mathematics, Physical Sciences and English.
Contact—
Mr. V. KRISHNA RAO
13/544, Kakerlavari St.,
NELLORE-1.

# ఎట్టకేలకు, చిట్టచివరకు చరణ్ సింగే ప్రధాని అయ్యాడు!



ఊహించని అదృష్టం
ఉపప్రధానిత్వం?

ఎట్టకేలకు చరణ్ సింగే నెగ్గారు. దాదాపు రెండు వారాలుగా ఢిల్లీ రాజకీయరంగంలో ముష్టాముష్టి, హోరాహోరి జరిగిన కుమ్ములాట, పదవికోసం ప్రాకులాట నిన్నటితో సమాప్తమైంది. మొరార్జీ, చరణ్ సింగ్ లు సమర్పించిన బలాబలాల జాబితాల్లో చరణ్ దే బలంగా ఉందని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నిర్ణయించి, ఆయన్ను కొత్తప్రభుత్వం ఏర్పర్చడానికి ఆహ్వానించడంతో, ఈ పక్షంరోజులు దేశాన్ని వేధించిన సమస్య ప్రస్తుతానికి పరిష్కారమైంది. ఇక రేపోమాపో శ్రీ చరణ్ సింగ్ ఈ దేశానికి ఐదవ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసి, తన జీవితధ్యేయం నెరవేర్చుకోబోతున్నారు.

రెండు మూడు రోజులుగా దేశం యావత్తూ అంకెల గారడీలో సతమతమైంది. మొత్తం లోక్ సభ సభ్యుల సంఖ్య 544 కాగా, అందులో ఒక స్పీకరు; ఐదు ఖాళీలు, రెండు డిస్క్వాలిఫికేషన్లు పోను, ప్రస్తుత సభ్యుల సంఖ్య 538 అయింది. సి. పి. ఎం. 22 మంది, అకాలీదళ్ కు చెందిన తొమ్మిదిమంది, ఆర్. ఎస్. పి. ఫార్వర్డ్ బ్లాక్ కలిసి ఏడుగురు మధ్యస్తంగా ఉండిపోవడంతో, ఇక 498 మంది మిగిలారు. మొరార్జీ అయినా, చరణ్ అయినా ఈ సంఖ్యనే పంచుకోవాలి. కానీ బుధవారంనాడు రాష్ట్రపతికి ఇరుపక్షాలూ సమర్పించుకున్న జాబితాల్లో చెరి 278 పేర్లు ఉన్నాయి. దాంతో కాస్త గందరగోళం, తికమక ఏర్పడింది. రెండుజాబితాల్లోనూ ఉన్న 'ఉభయదాసా ప్రవీణుల'ను తొలగించి, నికరమైన జాబితా తయారు చేయాల్సిన బాధ్యత రాష్ట్రపతి మీద పడింది.



రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి ఈ బాధ్యత తను సమర్థవంతంగాను, నిష్పాక్షికంగాను నెరవేర్చారనే అనాలి. ఎవరిబలం ఎంత, ఎవరిది ఆధిక్యత, ఎవరెవరి జాబితాల్లోని సంఖ్యలెంతెంత-అన్న ఉత్కంఠతో దేశం యావత్తూ ఎదురు చూస్తుండగా, అందరిదృష్టి రాష్ట్రపతి నిర్ణయంమీద

—కొరవ 7వ పేజీలో



మా ఇంటి ఆశాజ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో
వెలిగే జ్యోతి, మా అభివృద్ధికారకులు, అనురాగంతో
మమ్ములను తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి

## శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారి

## ద్వితీయ వర్ధంతి

తే 1-8-79 దీ బుధవారం పేడూరు గ్రామములో జరుపబడును. వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

—మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్ —సిద్దవరపు మధుసూదనరెడ్డి (అల్లుడు)

కిటకిటలాడుతున్న క్లాసురూములు, చాలీచాలని సిబ్బంది,
అస్తవిస్తు భవనాలతో, ఏ సౌకర్యమూ లేని పాఠశాలలు

# ఇదేనా విద్యాభివృద్ధి?

విద్యలో ఉన్నతప్రమాణాలని, ఆదర్శ పాఠశాలలని, ఏవేవో పెద్ద పెద్ద మాటలు చెప్తుంటారు ప్రభుత్వాధినేతలు. విద్యా మంత్రి మారిన కొత్తల్లో అయితే ఈ కంఠశోష మరింత హెచ్చుగావుంటుంది. అయితే వాస్తవంలో ఈమంత్రులు, నేతలు విద్యపట్ల, విద్యాలయాలపట్ల ఎంతశ్రద్ధ చూపుతున్నారన్నదే ప్రశ్న. మన బడుల, వాటిలో మనపిల్లల చదువులను ఒక్కసారి తరచిచూస్తే కడుపు తరుక్కుపోతుంది.

జి. ప. హైస్కూళ్ళది మరీ దారుణపరిస్థితి. జిల్లాలో 102 జి. ప. హైస్కూళ్ళున్నాయంటే, అందులో సగభాగం బందెలదొడ్లకంటే హీనమైన పరిస్థితులలో చదువులిప్పుతున్నాయి. ఉన్నత విద్యావిస్తరణ అవసరమే. అందుకెవరూ అడ్డం తరం చెప్పరు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చి మూడు దశాబ్దాలుదాటినా, ఇప్పటికీ మనం పెట్టుకొన్న విద్యాలక్ష్యపు పొలిమేరలకు దూరంగానేవున్నాం. దేశంలో ఇప్పటికీ నిరక్షరాస్యులదే పైచేయి. ఈ నాటికీ లక్షలాదిమంది పిల్లలకు ఓనమాలు కూడాచెప్పలేనిదౌర్భాగ్యపరిస్థితిలో వున్నాం మనం. అంతేఉన్నతవిద్యావిస్తరణ విద్యాప్రమాణాలనుదిగజార్చేది కాకూడదు. గుడ్డెద్దు చందంగా, కన్పించినచోటల్లా బోర్డుకట్టి, బడిపెట్టుకుంటూపోవడమే విద్యావిస్తరణ అని నేతలు భ్రమపడుతున్నారు. బడి పెట్టడంవరకే వారి బాధ్యత! తర్వాత, దానికి భవనంవుందా, బోర్డువుందా, అయ్యవార్లున్నారా అని చూసే దిక్కు కూడా వుండడంలేదు. ఇదొక విచిత్రపరిస్థితి:

## పాఠశాలల దుస్థితి

ఈ దుస్థితినుంచి ఎన్నేళ్ళుగడిచినా మన విద్యాలయాలు బయటపడలేక పోతున్నాయి. పోపీంది.

మన జి ప. హైస్కూళ్ళ దుస్థితి, దౌర్భాగ్య పరిస్థితికి నెల్లూరు శివార్లలో వున్న దొడ్ల చెంచు రామ రెడ్డి జి. ప. హైస్కూలు ఒక చక్కటి ఉదాహరణ. 1977లో కాలోలు ఈ స్కూలును ప్రారంభించారు. అప్పట్లో విద్యార్థులసంఖ్య 300. దానికి తగ్గట్టే 11 మంది టీచర్లు, క్లాము కొక్క సెక్షను, ఒక్కరూము, వగైరాలతో స్కూలును ఏడాదిపాటు నడిపారు. సంవత్సరం తిరిగేసరికి స్కూలు 'జనాభా' 500 కి చేరుకొన్నది. ఈ సంవత్సరం, విద్యార్థుల సంఖ్య అంతింతై, వటుడింతై నట్లు పెరిగిపోయింది. ఉరామరిగ్గా 800 మంది విద్యార్థులు చేరారు. విద్యార్థుల సంఖ్య పెరిగిందేకాని, టీచర్ల సంఖ్యమాత్రం స్థిరంగా వుండిపోయింది. ఇక భవన వసతి సంగతిచెప్పనక్కరలేదుకదా! క్లాస్‌రూంలు విద్యార్థులతో కిటకిటలాడి పోతున్నాయి. ఒక్క ఎనిమిదో తరగతిలోనే 180 మంది విద్యార్థులున్నారు. వారందరినీ ఒకరూంలో కూర్చోపెట్టి చదువు నూరిపోయడం టీచరు కెట్లాసాధ్యం? కాలుకదపడానికికూడా సందులేని ఆ తరగతిలో విద్యార్థుల పరిస్థితి ఏమిటి?

తాగను మంచినీళ్ళుకూడాలేవు ఈ దౌర్భాగ్యపు పాఠశాలలో. ఊరికి బయట వున్నందువల్ల, మునిసిపాలిటీ కొళాయిలు రావు. చుట్టుప్రక్కల ఎక్కడా బావికూడా లేదు. ఇక లైబ్రరీ, లాబరేటరీలవంటి ఖరీదైన సౌకర్యాలసంగతి అడగడందేనికి?

ఇటువంటి దయనీయ పరిస్థితిలో వున్నాయి మనపాఠశాలలు. ఈపరిస్థితిలో, అయ్యవార్లు పాఠాలు చెప్పడం లేదని, పిల్లకాయలు చదువులమీద శ్రద్ధచూపడం లేదని వాపోయి ఏంలాభం?

—కొరవ 11 వ పేజీలో


# మీ పరిసరాల్ని అందంగా మార్చుకోండి!

ఈ ఋతువులో......

మీ పాఠశాలలు, కళాశాలలు, కర్మాగారాలు,
ఆసుపత్రులు, మున్సిపాలిటీలు, పంచాయితీల పరిసరాలను
ఫలాలు, పుష్పాలు, పచ్చనిచెట్లు, చల్లని నీడలతో
సుందరంగా, ఆహ్లాదంగా మార్చుకోండి.
జులై, ఆగస్టు మాసాలు మొక్కలు
నాటడానికి అనువైన సమయం.

ఉచితం.... ఉచితం....

మొక్కలు, విత్తనాలు, ఉచితంగా లభిస్తాయి.

—సంప్రదించండి—

| జంటనగరాలలో : | జిల్లాలలో : |
|---|---|
| డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, | జిల్లా ముఖ్యపట్టణంలోని |
| ఎక్స్‌టెన్షన్ డివిజన్, | డివిజనల్ ఫారెస్టు |
| హైదరాబాదు-500 004. | ఆఫీసర్లు. |

ఫోన్ నెం : 30531 (ఎక్స్‌టెన్షన్ 45)

డైరెక్టర్ జెనరల్,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

నెం. 58/78-79


'క్లాసురూముకన్నా బందిలదొడ్డి నయం!'



నెల్లూరు జి. ప. హైస్కూలులో కిటకిటలాడుతున్న ఒక క్లాసురూము

## రైతును విస్మరించలేదు!

# ప్రభుత్వం తనబాధ్యత నెరవేరుస్తున్నది!

ఎట్టకేలకు, ఆలస్యంగానైనా, రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ ఆపత్సమయంలోకూడా రైతును విస్మరిస్తారా, అనాదరిస్తారా? అన్న అనుమానాలను పటాపంచలుచేస్తూ, ప్రభుత్వం కదలి వచ్చింది.

రైతుకు జరిగిన నష్టం ఒకరు తీరిస్తే పోయేదికాదు. ఒకనాటికి కోలుకోగలిగేది కాదు. ఏ ప్రభుత్వమైనా రైతు నష్టాన్ని భర్తీ చేయడం అసాధ్యం. అయితే నిండా మునిగిన పరిస్థితిలో కాసింత చేయూత అందించడం, కాలు, చేయి కూడదీసుకోడానికి సహాయం చేయడం ప్రభుత్వ కర్తవ్యం; విధి! ఆ బాధ్యతను నెరవేర్చుకొనేందుకు మన ప్రభుత్వంరంగం సిద్ధం చేస్తున్నది. ఆ కార్యక్రమంలో రుణాల పంపిణీ మొదటిది; ముఖ్యమైనది. అది ఇప్పుడు నెల్లూరుజిల్లాలో మొదలైంది.

జిల్లాలో రుణాల పంపిణీకిగాను ప్రభుత్వం ఎనిమిది పేజీల కరపత్రం ఒకటి తయారుచేసింది. రైతులకు ఇవ్వతలపెట్టిన రుణాలు; వాటి వివరాలు; ఎవరి ద్వారాఎట్లా రుణం పొందవలసింది, వగైరా విషయాలు దాంట్లోవున్నాయి. ఆ వివరాలను దిగువ ఇస్తున్నాం.

### వ్యవసాయం

తుఫాను దెబ్బకు కుదేలైపోయిన అరటి, తమలపాకు, మంచినిమ్మ, కూరగాయల తోటలకు హెక్టారుకు వెయ్యి రూపాయలు, ప్రతికి 400 రూపాయలు అప్పుగా ఇస్తారు. వీటిలో చిన్నతరహా రైతులకు 25 శాతం, సన్నకారు రైతులకు 33 1/3 శాతం సబ్సిడీ వుంటుంది. ఈ అప్పులన్నీ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఇస్తుంది. వీటితోపాటు తిరుగా పంట వేసుకోడానికి స్వల్పకాలిక

—కొరవ 11 వ పేజీలో

తుఫాను అప్పులు-
ఎవరినడగాలి?
ఎట్లా పొందాలి?


## నెల్లూరు జిల్లాపరిషత్ టెండరు నోటీసు

1979-80 వ సంవత్సరమునకు నెల్లూరు జిల్లాపరిషత్తు సెంట్రల్ డ్రగ్ మరియు మెడికల్ స్టోర్సుకు కావలసిన కంటింజెంటు వస్తువులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు 1979 వ సంవత్సరము ఆగస్టు నెల 8 వ తేదీ సాయంత్రము 2 గంటలవరకు నెల్లూరు జిల్లాపరిషత్తు కార్యాలయములో తీసుకొనబడును. టెండరుఫారములను వివరములతోసహా ప్రతి 1 టికి రూ 5-00 ల చొప్పున జిల్లాపరిషత్తు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలములో చెల్లించిగాని, జిల్లాపరిషత్తు జనరల్ నిధులకు జమకట్టి, చలానా ద్వారాగాని, జిల్లాపరిషత్తు డిప్యూటీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి మనియార్డరుద్వారా చెల్లించిగాని మరియు దరఖాస్తుపెట్టి పొందవచ్చును. టెండరు సీల్డుకవరుపై "కంటింజెంటు వస్తువుల టెండరు" అని వ్రాసి నెల్లూరు జిల్లా పరిషత్తు డిప్యూటీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి నిర్ణీతమైన తేదీలోపల పంపవలయును.

సదరు సీల్డు టెండర్లు డిప్యూటీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే గాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని తే 8-8-1979 ది సాయంత్రము 2 గంటలకు తెరువబడును, దరఖాస్తుఫారముల వెల తిరిగి వాపసు ఇవ్వబడదు.

యం. వ్యాసకుమార్
డిప్యూటీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
జిల్లాపరిషత్తు - నెల్లూరు.

**బూతు సినిమాల ప్రభావం**

# సెక్సు ప్రవాహాన్ని అరికట్టేదెవరు?

**ప్రజలమీద వుండదా?**

సినిమారంగం వినోద విజ్ఞానాలకంటేముందు వ్యాపారాన్ని చూసుకోవలసినమాట నిజమే. కాని, ప్రేక్షకులలోని బలహీనతలను రెచ్చగొట్టి దోచుకోవడం వ్యాపారం అన్పించుకోదు. ఇప్పుడొస్తున్న సినిమాలలో ఇదే జరుగుతూంది. తాత్కాలికంగా బొక్కసం నింపుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. కాని, సమాజంమీద దాని ప్రభావం దారుణంగా వుండబోతుంది.

''బాక్సాఫీసు హిట్టయ్యే ఫార్ములాలు తెలియునా? సెక్సప్పీల్ సీన్లుతప్ప షార్టుకట్లు లేదుగురూ!''

గజ్జల మల్లారెడ్డి ఏనాడో ఈ చిదంబర రహస్యం విప్పిచెప్పాడు. నిజమే! మన సినిమా రంగం హోల్మొత్తం 'సెక్సప్పీలు సీన్లు'. 'కొక సనికోలప్పలు' లేకుంటే 'వెండితెరకు నిండుదనం పండించలే'మనే నిశ్చయానికి వచ్చేసింది. ఒక్క తెలుగే కాదు, తమిళం, మళయాళం, ఇంకా చెప్పాలంటే హిందీతోసహా, ప్రతి సినిమా రంగంలో సెక్సురసం 'డైనిటీ లేక డేంజరుగా పారుతోంది'! దానికి ఆనకట్టలు వేసే ధైర్యం సినీ జీవులెవరికీ లేదు

సామాన్య మానవుడి జీవితంపైన సినిమాల ప్రభావం అచ్చితంగా వుంటుంది. సినిమాలలోని పాత్రలతో పోల్చుకొనే సినిమా పిచ్చోళ్ళు నిజజీవితంలో మనకు ఎందరో తారసపడుతుంటారు. అంత నాటిగా కాకపోయినా, ప్రతి ఒక్కరిమీద సినిమాల ప్రభావం అంతో ఇంతో వుండి తీరుతుంది.

ఇదివరకు బుర్రకథలు, తోలుబొమ్మలాటలవంటి జానపదకళలద్వారా ప్రజలు ప్రభావితులయ్యేవారు. సినిమాలు వచ్చిన తర్వాత వారిదృష్టి ఇటువైపు మళ్ళింది. దానివల్ల రాజకీయంగాకాని, సాంఘికంగా గాని ప్రజలకు తమభావాలు చెప్పాలను కొనేవాళ్ళు, చైతన్యం తీసుకరావాలని ఆశించేవారు, సినిమాలను ఆశ్రయించటం తప్పనిసరైంది. ఆనాటి మాలపల్లినుంచి నేటి మా భూమి దాకా ఈ కోవకుచెందిన చిత్రాలు ఎన్నో వచ్చాయి. వస్తూనే వున్నాయి.

సినిమాలుచూసి మంచి నేర్చుకొనేవాళ్ళు, సినిమాలలోని చెడును వంటబట్టించుకోకుండా వుంటారా? దానికన్నా ఇది సులువుగా ఆకర్షిస్తుందికదా? సినిమాలు చూసి పిల్లలు చెడిపోతున్నారని అనడం అర్థంలేని మాట. అయితే ప్రజలలో, ముఖ్యంగా యువతరంలో వున్న చెడులో సినిమాల భాగం మాత్రం తప్పనిసరిగా వుండి తీరుతుంది.

మరి ఈ పరిస్థితి సినిమా దర్శకులకు, నిర్మాతలకు తెలియదా? తెలియకకాదు, తెలిసినా పట్టించుకోవడం లేదనేది బహిరంగ రహస్యం.

ఇప్పుడొచ్చే సినిమాలు ఎంత బూతుగా ఎంత రోతగా వుంటున్నాయి? ఎన్ని సినిమాలను మనం తల్లి, చెల్లిని ప్రక్కన పెట్టుకొని చూడగలుగుతున్నాం? ప్రతి సినిమాలో ఒక రేప్ సీను. దాన్ని ఎంత సాగదీస్తారని? పయిటలాగాలి, చీర పీకాలి, జాకెట్ చించాలి.... ఇట్లా ఒక్కొక్క అంగాన్ని, నిదానంగా ప్రేక్షకుడు నిగ్రహం కోల్పోయి, రెచ్చిపోయే దాక ఆ సీను అట్లా కొనసాగుతునే వుంటుంది. డ్యూయెట్లు ఇదివరకు సంసారపక్షంగావుండేవి. అవి ఇప్పుడు 'స్లో' 'సెక్సు' 'పాయిజన్' సృష్టించడంలో రేప్‌సీన్లకేమీ తీసిపోవడంలేదు. ఒకరిమీద ఒకరు పడి దొర్లాడడం, కౌగిలించుకోవడం, ఎగిరి గంతులు వేయడం.... ఇదీ, యుగళగీతం. దానికితోడు సినీకవుల బూతుగీతాలు. తిక్క రేగి, తిమిరెక్కి చిలకకొట్టుడ్లు.... ఇవీ యుగళగీతం లక్షణాలిప్పుడు. ఇక పడకగది సీన్లున్నాయి. ఆ ముసుగులో గుద్దులాటల సంగతి ఇక చెప్పాలా?

## సినిమా ముచ్చట్లు



బొమ్మలకొలువులో సెక్సురసాన్ని చక్కగా పోషిస్తున్న జయమాలిని, ప్రసాద్‌బాబు

ఈమధ్య మళయాళం సినిమాలొస్తున్నాయి. శృంగార కలలట. ఆమె మధుర రాత్రులట'. వీటిల్లో కథవుండదు. నటన వుండదు. కళకు సంబంధించిన వాసనలేవీ వుండవు. కథానాయిక వంటిమీద నూలు పోగువుండదు. డ్రాయరుతో తప్ప హీరో కనిపించడు. ఇంతపచ్చిగా బూతును పల్లెల్లోకి ఇంజక్టుచేస్తున్న సినిమాలను సెన్సారు వాళ్ళు ఎట్లా అనుమతిస్తున్నారో అర్థం కాదు. చండమారుత, ప్రజానాయకుడు వంటి చిత్రాలను ముప్పతిప్పలుపెట్టి, మూడుచెరువుల నీరుత్రాగించే ఈ స్వాములు, బ్లూ ఫిలింలకంటే బూతుగావుండే చిత్రాలు ఎట్లా సర్టిఫికేటుకు అర్హమైనట్లు కన్పిస్తాయో బోధపడదు. అర్థమైతే సినిమా రంగం 'సినిమా' మాయాలోకమెట్లా అవుతుందిమరి?

### 'ధర్మ యుద్ధం'

రజనీకాంత్, శ్రీదేవిలతో శ్రీ నందన పరిసిబ మూవీస్‌వారు 'ధర్మయుద్ధం' నిర్మించారు. తన తండ్రిని చంపిన వారిమీద పగ తీర్చుకోవడమే ఈ ధర్మ యుద్ధం. అతని చిత్త చాపల్యాన్ని నివారించడానికి

—కొరవ 10 వ పేజీలో


# కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినవి. మీ షేవ్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

## కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National

సాంకేతిక నైపుణ్యం: జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

## రష్! రష్!

## హెవీ రష్!!

సినిమా టిక్కెట్లకోసంకాదు—

కాల్ గ్యాస్ కోసం కానేకాదు—

షడ్రసోపేతంగా

మధుర రుచుల భాండాగారంగా

ఉల్లాసానికి ఆటపట్టుగా

అందరిని అలరిస్తున్న

మురళీకృష్ణ స్వీట్సుకోసం!

★

# మురళీకృష్ణ భవన్

స్వీట్సు, సావరీస్, కూల్ డ్రింక్స్


మద్రాసు బస్టాండు, నెల్లూరు.

ఫామిలీస్‌కోసం సీటింగ్ ప్రత్యేకంగా ఏర్పాటుచేశాము.

---

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు



SALES & SERVICE

## బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ 1212

---

## మీకు మంచి ఉద్యోగం కావలెనా?

10 వ తరగతి, యింటరు ప్యాసు అయిన విద్యార్థులకు

A. M. I. E , L. C. E., L. E. E., L. M. E. కోర్సులు

తే 1—8—1979 దీ నుండి మొదలు పెట్టబడును.

—వివరములకు—

శ్రీ సర్వోదయా కాలేజి ఆఫ్ టెక్నాలజి

బారకాసు - నెల్లూరు-1

---

## పూర్ణా బ్రెడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

విజయగోపాలపురం - నెల్లూరు.

రొట్టెలు [బ్రెడ్సు], బిస్కెట్సు తయారుచేయుటకుగాను 10 మంది వర్కర్లు కావలెను.

ఈ రెండింటిలో అనుభవముగలిగి, పనిచేయుగలవారికి ప్రభుత్వ నిర్ణయ స్కేలు యివ్వబడును

అనుభవములేనివారికి, పైరెంటిలో ఏపనియందైనను ఉత్సాహము చూప గలిగిన వ్యక్తులకు 6 మాసములు, యీక్రింది షరతులకు లోబడి ట్రయినింగ్ యివ్వబడును.

ట్రయినింగు కాలము పూర్తి అయిన తరువాత కనీసము 3 సంవత్సరముల కాలము కంపెనీలో గ్యారంటీగా పనిచేయుటకు అగ్రిమెంటు యివ్వవలయును.

ట్రయినింగుకాలమున నెల 1 కి రు. 100_00 లెక్కన స్టయిఫండు యివ్వ బడును. రెండుదఫాలు కాఫీ లేక టీ సౌకర్యము గలదు. ట్రయినింగుకాలమున ఉత్సాహముగ పనిచేయుచూ తృప్తిగా వుపయోగపడగలరనే వ్యక్తులకుమాత్రము ట్రయినింగును గమనించి మధ్యాహ్న భోజనవసతి యివ్వబడును.

ట్రయినింగు సంతృప్తిగ పూర్తిచేసి, పని బాగానేర్చుకొని వుపయోగపడ గలవ్యక్తులకు, ట్రయినింగు కాలము తరువాత ప్రభుత్వమువారు నిర్ణయించి వుండు స్కేలుప్రకారము జీతము యివ్వబడును.

యిష్టపడువారు తే 15 - 8 - 79 దీ లోగా ఫ్యాక్టరీలో మేనేజిమెంటు వారిని సంప్రదించవలయును.

ఈ ప్రకటన కాపీ యెంప్లాయ్‌మెంటు Exchange నెల్లూరువారికికూడా యిచ్చియున్నాము

---

# ※※※※ క్లియరెన్సు సేల్సు ※※※※

మావద్దనున్న స్టాక్ క్లియరెన్సుకుగాను గొప్ప తగ్గింపు అమ్మకం!

**ఈ క్రింది స్టాకుపై 16-7-79 నుండి 15-8-79 వరకు మాత్రమే!**

## 20% డిస్కౌంట్ యివ్వబడును

టెరీన్ చీరలు, అమెరికన్ జార్జెట్, షిఫాన్

ఎంబ్రాయిడరీ, కాటన్ పట్టా, గద్వాల్, కాటన్, కోటా కారీస్,

మల్‌మల్ కారీస్, టెరివాయిల్, పాలిస్టర్, ఆరగంజా, చినాన్, వెంకటగిరి, కోటా

పెయింటింగ్ చీరలు, అరవింద్, క్యాలికో, డి. సి. యం. మిల్సు చీరలు, ఫుల్‌వాయిల్, జర్సీ మెటీరియల్, షోలాపూర్

సిల్కు బెడ్‌షీట్స్, బాంబే ప్రింట్ బెడ్‌షీట్స్, ఉలన్ రగ్గులు, చిన్నపెద్ద సైజులలో

అన్నిరకముల రెడీమేడ్‌దుస్తులు (ఆడవారికి, మగవారికి) టెర్లిన్ టెరికాటన్

షర్టింగులు, పాలిస్టర్, స్పన్, టెరిన్, టెరివూల్ ప్యాంట్స్.

ఈ క్రింది రకములపై

## 10% డిస్కౌంట్

బిన్ని టెరీన్, టెరికాటన్ షర్టింగ్, బిన్ని స్కూలు యూనిఫారాలు, బిన్ని టవల్స్, మెట్టూర్‌మల్, లాంగ్‌క్లాత్ మరియు అన్నిరకములపై యివ్వబడుచున్నది. పైఅవకాశము స్టాకు వున్నంతవరకు మాత్రమే! టైం అయిపోతుంది! త్వరపడి కొనుగోలు చేయండి!

# పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

సుబేదారుపేట (ఫోన్: 1516 పిపి) నెల్లూరు

గమనిక: పై స్టాక్ అమ్మకం వాడకందార్లకుమాత్రమే. బట్టలషాపువారికి హోల్‌సేల్ అమ్మకంలేదు.

Edited Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)